
ఈనాడు
అనంతపురం
బుధవారం 16 ఆగస్టు 2017 | 16 పేజీలు

తిరంగా.. ప్రగతి తరంగ!

- త్రివర్ణ స్ఫూర్తితో అభివృద్ధికి అంకితం
- జాతీయ పతాకాన్ని ఎగరేసిన మంత్రి కాలవ
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చిన్నారుల నృత్య వైభవం.. కళారూపాల సందడి.. జానపదుల జయభేరి.. సాంస్కృతిక రాజసం.. మహనీయుల త్యాగాలు స్మరిస్తూ.. భరతమాత కీర్తిని స్తుతిస్తూ.. ప్రతి మది పులకించిన వేళ మువ్వన్నెలు మురిశాయి. పోలీసు బలగాల కవాతు.. ప్రగతిని చాటిన శకట రూపాలు.. సమర్థ సేవలకు సత్కారాలు.. ప్రతిభకు అభినందనలతో ఆద్యంతం సందడిగా.. ఆకాశమే హద్దుగా.. అంగరంగ వైభవంగా జరిగిన ఆత్మీయ క్రతువుకు అనంతపురంలోని పోలీసు పరేడ్ మైదానం వేదికైంది. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన జెండా పండగ కార్యక్రమానికి మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. త్రివర్ణ పతాక స్ఫూర్తితో.. ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరిస్తూనే.. అభివృద్ధికి ప్రతి ఒక్కరు అంకితం కావాలని మంత్రి

మిగతా 7లో



జయహో: జాతీయ జెండా ఎగరేస్తున్న మంత్రి కాలవ



మనసంతా భారతీయం



తల్లి భారతికి వందనం



అదనుంది.. ఆసరా లేకుంది!

- ప్రత్యామ్నాయ విత్తు దరి చేరేనా?
- గిరాకీ ఉన్న విత్తుకు తీవ్ర కొరత
- జిల్లాలో అందుబాటులో అంతంతే

ఈనాడు, అనంతపురం: "వరుణుడు కరుణించలేదు.. కాడి సాగలేదు.. విత్తు పడలేదు.. ఒక్క మాటలో చెప్పాలంటే ఖరీఫ్ చిన్నబోయింది. తాజాగా ఆగస్టులో కూడా సగం రోజులు గడిచిపోయాయి. వేరుసెనగ వేసేందుకు అవకాశం లేని దైన్యం. ఇప్పుడిప్పుడే ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేద్దామని చిరు ఆశ. ఇందుకు అవసరమైన విత్తు మాత్రం అందుబాటులో లేదు. ఇదిగో విత్తు సిద్ధమైపోతోందని అధికారుల ప్రకటన. ప్రత్యామ్నాయం అందక రైతన్నలు తల్లడిల్లుతున్న తరుణమిది."

ఖరీఫ్‌లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. జిల్లాలో వర్షాధారంగా సాగుచేసే వేరుసెనగ రైతులు ఈసారి తీవ్ర ఆవేదనలో ఉన్నారని తెలుసు.. మొత్తం మీద ఖరీఫ్‌లో నాలుగింట మూడొంతుల విస్తీర్ణం సాగులోకి రాలేదని తెలుసు.. వీరికి ప్రత్యామ్నాయ పంటల విత్తు పంపిణీ చేయాలనీ తెలుసు.. మరో వైపు చినుకులు కురిసి అదను వచ్చినా విత్తు అందుబాటులో లేదు. అసలు విత్తు ఇస్తారా? లేదా? అని రైతులు డోలాయమానంలో ఉన్నారు. మరోసారి అప్పోసొప్పో చేసి వ్యాపారుల వద్ద

మిగతా 7లో

అనుమానంతోనే కడతేర్చాడు

పట్నం, (కదిరిపట్టణం), న్యూస్‌టుడే: వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో కట్టుకున్న భార్యను భర్తే కిరాతకంగా బండరాళ్లతో మోది హత్యచేశాడు. ఈనెల 11న కదిరి మండలం యర్రదొడ్డిగంగమ్మ మోరీ వద్ద జరిగిన మహిళ హత్యకేసు నిందితుడిని మంగళవారం పోలీసులు అరెస్టుచేశారు. కదిరి ఇన్‌ఛార్జి డీఎస్పీ వెంకటరమణ వివరాలు వెల్లడించారు. కదిరి మండలం వై.కొత్తపల్లికి చెందిన పోలేగంగిరెడ్డికి అదేగ్రామానికి చెందిన సరస్వతితో పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య సఖ్యత లేక తరచూ గొడవలుపడేవారు. పలుమార్లు పెద్దమనుషులు సర్దిచెప్పి కాపురానికి పంపినా తిరిగి ఘర్షణపడి ఆమె పుట్టింటికి వెళ్లిపోయేది. గత కొద్దిరోజులుగా వేర్వేరుగా ఉంటున్నారు. తాజాగా భార్యను కాపురానికి పంపాలంటూ అత్తగారింటికి వెళ్లి గొడవపడ్డాడు. ఈ విషయమై భార్య, అత్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అనుమానం పెంచుకున్న ఎలాగైనా భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. హత్య జరిగిన రోజు ఉదయం భార్యను కాపురానికి పంపాలని పోలీసులు, పెద్దమనుషులకు గంగిరెడ్డికోరినట్లు సమాచారం. ఈక్రమంలోనే భార్యను కలిసి మాయమాటలు చెప్పి గ్రామానికి వెళ్దామంటూ మోరీ వద్దకు తీసుకెళ్లి మెడకు చీర చుట్టిబండరాయితో తలపై బలంగా మోది హత్యచేశాడు. గుర్తుతెలియని హత్యగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం తానే హత్యచేశానంటూ నిందితుడు గంగిరెడ్డి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు డీఎస్పీ తెలిపారు. కేసు ఛేదనలో సీసీ కెమెరాలు చిత్రాలు కీలకమయ్యాయని సీఐ శ్రీనివాసులు, పట్నం ఎస్సై రాఘవయ్య తెలిపారు. నిందితుడి గంగిరెడ్డిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

ఏటీఎం కార్డుతో మోసం


ఏటీఎం కార్డును చూపుతున్న బాధితుడు రఘురాం

ధర్మవరం, న్యూస్‌టుడే: ఏటీఎం కేంద్రంలో నగదు తీసుకునేందుకు వెళ్లిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. మాటల్లో పెట్టి ఓ అపరిచిత వ్యక్తి అతని చేతిలో ఉన్న ఏటీఎం కార్డును తీసుకుని రూ.40 వేలు డ్రా చేశాడు. వెంటనే బాధితుడు ధర్మవరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి వివరాల మేరకు.. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన రఘురాం బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు డ్రా చేసేందుకు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి కూడలి వద్ద ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం వద్దకు వచ్చాడు. అప్పటికే అక్కడ మరో వ్యక్తి ఉన్నాడు. అతను నగదు తీసుకునేందుకు ఏటీఎం కార్డును మెషిన్‌లో ఉంచి పిన్ నెంబరు నమోదు చేశాడు. అతని ఖాతాలో నగదు లేకపోవడంతో వెనుదిరిగాడు. అక్కడే ఉన్న రఘురాంతో మాటలు కలిపాడు. ఏటీఎం సిగ్నల్స్ రావడం లేదు. మీ కార్డు ఇవ్వండి ఒకసారి ప్రయత్నించి ఇస్తాను అంటూ నమ్మబలికాడు. వెంటనే అతను కార్డును మెషిన్‌లో ఉంచి నగదు రాలేదని తిరిగిచ్చేశాడు. వెంటనే అక్కడ్నుంచి బయల్దేరిన రఘురాంకు కొన్ని గంటల వ్యవధిలోనే రూ.40 వేలు అతని ఖాతానుంచి డ్రా అయినట్లు చరవాణికి సంక్షిప్త సందేశం రావడంతో ఉలిక్కి పడ్డాడు. తర్వాత అతని చేతిలో ఉన్న ఏటీఎం కార్డును పరిశీలించగా.. మరొకరి పేరుతో ఉండడం గమనించి మోసపోయానని తెలుసుకొని ధర్మవరం పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు వివరాలు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

60 కొళాయిల చోరీ

రాయదుర్గం పట్టణం : పట్టణంలోని ఆదర్శ పాఠశాల వసతి గృహంలో సోమవారం రాత్రి 60 కొళాయిలను దొంగలు ఎత్తుకెళ్లారు. ప్రిన్సిపల్ ప్రకాష్ నాయుడు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదర్శ పాఠశాల వసతిగృహం ఇటీవలే ప్రారంభించారు. ఈ భవనంలో కిరాణ ఇతర సామగ్రి భద్రపరిచారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గేటు ద్వారా లోపలికి దూకి ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలను బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించారు. వసతి గృహంలో ఉన్న 60 కొళాయిలను దొంగలు ఎత్తుకెళ్లారు. ఐడీ పోలీసులు వివరాలు సేకరించారు. ఒక్కొక్క కొళాయి సుమారు రూ.400 ఉంటుందని సిబ్బంది తెలిపారు.

గొంతు కోసుకొన్న విద్యార్థి

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలో ఓ విద్యార్థి గొంతు కోసుకున్నాడు. స్థానికుల వివరాల మేరకు... సూరప్పకట్టకాలనీలో ఉంటున్న సూరి కుమారుడు ప్రభుకుమార్(17) స్థానికంగా ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. తనను ఎవరో అపహరించారని, ఎక్కడికో తీసుకెళుతున్నారని కుటుంబీకులకు రకరకాలుగా చెప్పేవాడు. మంగళవారం రాత్రి ఇంట్లో కత్తితో గొంతు కోసుకున్నాడు. కుటుంబీకులు గమనించి ఆస్పత్రికి తరలించారు. కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.


గొంతుకోసుకొన్న విద్యార్థి ప్రభుకుమార్


హతుడు సాయి

వ్యక్తి దారుణ హత్య

కొత్తచెరువు: పొలాల్లో బోయ సాయి(40) అనే వ్యక్తిని బండరాయితో తలపై మోది దారుణంగా హత్యచేశారు. స్థానిక విజయనగర కాలనీలో ఇళ్లకు కూతవేటు దూరంలో మంగళవారం రాత్రి హత్య జరగడం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. నాగభూషణ రెండో కుమారుడైన సాయి డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. సోమవారం అన్నదమ్ములతో కలిసి చెరువు కట్టకింద పొలంలో బోరు తవ్వించాడు, సమృద్ధిగా నీళ్లు పడ్డాయి. మంగళవారం పొలాల్లో ముళ్లపొదల మధ్య హతమవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద బండరాయితో తలపై మోది కిరాతకంగా హత్యకు పాల్పడ్డారు. హతుడు సంఘటనా స్థలానికి ఎందుకు వచ్చాడనేది పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన ప్రదేశంలో ఆధారాలకోసం ఎస్ఐ రాజశేఖరరెడ్డి పరిశీలించారు. నిందితులను త్వరలో గుర్తిస్తామని ఎస్ఐ తెలిపారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: మహిళలపై నానాటికీ దాడులు అధికమవుతున్నాయని, వీటిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీమహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, పద్మావతి తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా అనంతపురంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహాత్మగాంధీ విగ్రహం ఎదుట సమాఖ్య నాయకురాళ్లు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలియజేశారు. అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా మహిళలకు సమాజంలో స్వేచ్ఛ, భద్రత లేకుండా పోయిందన్నారు. మహిళ అర్ధరాత్రి రోడ్డుపై ఒంటరిగా నడిచినప్పుడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లని గాంధీ తెలిపారని గుర్తుచేశారు. ప్రస్తుతం పగలు కూడా ఒంటరిగా నడవలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సమాఖ్య గౌరవాధ్యక్షురాలు చిరంజీవమ్మ, నాయకులు అరుణ, ఆశాబీ, ఖుర్షీదా, జయలక్ష్మి, కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తూ..

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

గుత్తి, న్యూస్‌టుడే: మండలంలోని బసినేపల్లి తండా వద్ద మంగళవారం మధ్యాహ్నం ట్రాక్టర్‌తో సేద్యం చేస్తున్న డ్రైవర్ ప్రమాదవశాత్తు పాడుబడిన బావిలో పడి మృతిచెందాడు. కర్నూలు జిల్లా గుత్తి ఎర్రగుడికి చెందిన నాగరాజు (25) బసినేపల్లి తండాకు చెందిన ఓ రైతు పొలంలో సేద్యం చేసేందుకు వచ్చాడు. పొలంలో ఎత్తుపల్లాలు ఉండటంతో ఆయన ఓచోట ఉన్నఫళంగా బ్రేకులు వేశాడు. వెంటనే ట్రాక్టర్ సమీపంలోని పాడుబడిన బావిలో పడిపోయింది. నాగరాజు ట్రాక్టర్ కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలతో అతడు అక్కడికక్కడే మరణించాడు. చేతికొచ్చిన కొడుకు మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన నాగరాజు

ఆర్టీసీ ఛార్జీలపై ఆందోళన

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో అనధికారికంగా ఛార్జీలు పెంచారని ప్రయాణికులు గొడవపడ్డారు. అనంతపురం బస్టాండ్‌లో మంగళవారం సాయంత్రం గొడవ చోటు చేసుకుంది. అసలేం జరిగిందంటే.. శనివారం నుంచి మంగళవారం వరకూ వరుసగా నాలుగురోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవులు వచ్చాయి. ఇతర ప్రాంతాల్లోని జిల్లాకుచెందిన ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కువగా వచ్చారు. సెలవులు ముగియడంతో మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో ఆర్టీసీ ప్రాంగణం కిక్కిరిసింది. ఇదే క్రమంలో ఆర్టీసీ అధికారులు బెంగళూరుకు వెళ్లే బస్సు ఛార్జీలు పెంచారు. సాధారణంగా బెంగళూరుకు రూ.280 ఛార్జీ ఉండగా. . సుమారు రూ.400కు పెంచారు. అనంతపురం నుంచి బెంగళూరుకు ప్రతి అరగంటకు బస్సు సదుపాయం ఉంది. అయినా ఛార్జీలు పెంచారు. తాడిపత్రి నుంచి బెంగళూరుకు బయలుదేరిన బస్సులో బెంగళూరు వరకూ టికెట్టు తీసుకున్నా అనంతపురం రాగానే అదనపు ఛార్జీలు ఇవ్వాలని కండక్టరు కోరడంతో ప్రయాణికులు మండిపడ్డారు. మధ్యలో ఛార్జీలు ఎలా పెంచుతారని అధికారులను నిలదీశారు. అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లే అన్ని బస్సుల్లోనూ ఛార్జీలు పెంచారని, అలాగే తాడిపత్రి బస్సులో కూడా పెంచినట్లు అధికారులు చెప్పారు. ప్రయాణికుల ఆందోళనతో అధికారులు వెనక్కు తగ్గారు. సాధారణ ఛార్జీలే వర్తిస్తాయని ప్రకటించారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది.

అంతర డిగ్రీ కళాశాలల పోటీల్లో మార్పు

ఎస్.కె.విశ్వవిద్యాలయం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించే అంతర డిగ్రీ కళాశాలల పోటీల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చేశామని క్రీడా కార్యదర్శి డాక్టర్ బి.జెస్సీ తెలిపారు. మిడ్ పరీక్షలు ఉండటంతో మార్పు చేసినట్లు చెప్పారు. మారిన షెడ్యూల్ ప్రకారం ఇలా...

క్రీడాంశం	వేదిక	తేదీ
గ్రూపు-ఎ	ధర్మవరం కేహెచ్‌జీడీసీ	29.8.2017 నుంచి 31.8.2017
గ్రూపు-బి	అనంతపురం ఎస్ఎస్‌బీఎన్	6.9.2017 నుంచి 8.9.2017
గ్రూపు-సి	ఉరవకొండ జీడీసీ	15.9.2017 నుంచి 17.9.2017
ఉమెన్ మీట్	అనంతపురం జీడీసీ	23.9.2017 నుంచి 25.9.2017
క్రికెట్, సాఫ్ట్‌బాల్	ఎస్ఎస్‌బీఎన్	25.11.2017 నుంచి 3.12.2017
అథ్లెటిక్ మీట	ఎస్కేయూ	7.12.2017 నుంచి 8.12.2017

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం -	రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.170
బోన్‌లెస్ -	రూ.300
హోల్‌సేల్ లైవ్ -	రూ 72
నాటుకోడి (లైవ్) -	రూ.330
నాటుకోడి మాంసం -	రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ.52
హోల్‌సేల్(100) - రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	310.00	250.00
గరిష్ఠ ధర:	407.00	346.00
సగటు ధర:	358.00	307.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... లై
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. నేనే రాజు నేనే మంత్రి
- గౌతమి... గౌతమ్‌నంద
- త్రివేణి... జయ జానకి నాయక
- తరంగిణి... నక్షత్రం
- తేజస్విని... టాయ్‌లెట్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. లై
- స్వప్న... టక్కర్ పంచ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... రారండోయ్ వేడుక చూద్దాం



మది మది నిండా.. మురిసిన మువ్వన్నెల జెండా...

అంబరాన్నంటిన స్వాతంత్ర్య దిన సంబరాలు



వందేమాతరం... అనంతపురం విశ్వభారతి



స్వర్గం కన్నా మిన్న ఈ నేల.. గార్లదిన్నె అక్షర పాఠశాల



నృత్యంలో ప్రథమం: అనంతపురం ఆర్డీటీ విద్యార్థులు

నువ్వు.. నేను.. కలిస్తే మనం. మనం.. మనం.. కలిస్తే జనం. జనం.. జనం.. కలిస్తే ప్రభంజనం.. అదే డెబ్బయ్యేళ్ల స్వేచ్ఛా భారతం.. అంటూ ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగింది. వందేమాతరం అంటూ.. ఉద్యమానికి ఊపిరిలూదుతూ.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకొంది. పంద్రాగస్టు వేడుకలకు వేదికైన పోలీసు పరేడ్ మైదానంలో మది మది నిండా మువ్వన్నెల జెండా మురిసిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవాలను జిల్లా అంతటా మంగళవారం వైభవంగా నిర్వహించారు. వాడవాడలా.. వీధివీధిన తిరంగా జెండా రెపరెపలాడింది. ఆబాల గోపాలం.. ఆనందంతో సంబరాలు చేసుకొన్నారు.

\- న్యూస్‌టుడే



మా తుఝే సలాం.. కూడేరు కస్తూరిబా విద్యార్థుల అభినయం



బాలికల కవాతు



సెల్‌లో బంధిస్తూ..



భారతీయం: ఆర్డీటీ విద్యార్థులు



జయహో.. అనంతపురం శ్రీ విజ్ఞాన్ పాఠశాల



వందనం భారతమాత



శాంతి భద్రతలే కర్తవ్యం: పోలీసు శాఖ



శకటాల్లో ప్రథమం: సూక్ష్మసేద్యం, వెలుగు శాఖ





ప్రమాదాల నివారణలో ముందు: అగ్నిమాపక శాఖ



ప్రగతి శకటం

హిందూపురం

ఉచిత వైద్యశిబిరం

సంతేబిదనూరు(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: విప్రో కేర్ సౌజన్యంతో చైతన్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సంతేబిదనూరులో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డా.హరీష్ 80 మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. విషజ్వరాలు ప్రబలుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. శిబిరంలో చైతన్యసంస్థ ప్రతినిధులు నాగమణాచారి, శాంతమ్మ, రామాంజనేయులు, కరీమున్నా, నితిన్, రంగస్వామి, రామచంద్రారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సందడిగా కృష్ణాష్టమి


చిలమత్తూరులో విశేష అలంకరణ


పురంలో చిన్నారుల వేషధారణ

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రావణమాసం, శ్రీకృష్ణజన్మాష్టమి పురస్కరించుకొని మంగళవారం హిందూపురంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కుసుమ భజన మండలి ఆధ్వర్యంలో సింగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలోని లలితాదేవికి మంగళవారం కుంకుమార్చన నిర్వహించారు. కన్యకాపరమేశ్వరీ ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నానెప్పనగర్, మిట్టమీదపల్లి, హౌసింగ్‌బోర్డుకాలనీ, ఎన్టీఆర్ కాలనీల్లోని షిర్డీ సాయిబాబా ఆలయాల్లో శ్రీకృష్ణ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. చిన్నమార్కెట్ ప్రాంతంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వివిధ వేషధారణల్లో చిన్నారులు సందడి చేశారు. ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

కొండూరు(లేపాక్షి): కొండూరు వేద విద్యావిహార్‌లో కృష్ణాష్టమి వేడుకలను కరస్పాండెంట్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో తెదేపా నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: శ్రీభూనీళ సమేతుడైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మండలంలోని యాదవులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం నాయకులు శివారెడ్డి, చెరువు సంఘం నాయకుడు నరసింహారెడ్డి, కార్యదర్శి లాయర్ కృష్ణమూర్తి, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


చినమార్కెట్ ప్రాంతంలో ప్రత్యేక అలంకరణ


సింగిరెడ్డిపల్లిలో పూజలు

జూదరుల అరెస్టు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధి మోడల్‌కాలనీ సమీపంలో మంగళవారం జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేయగా హిందూపురం, లేపాక్షికి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులతో పాటు ఇద్దరు క్లర్కులు, మరో ముగ్గురు పట్టుబడ్డారన్నారు. వారి నుంచి రూ.35300 స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

లారీని ఢీకొన్న కారు


దెబ్బతిన్న కారు

కోడూరు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోడూరు ముందు వెళుతున్న లారీని కారు ఢీకొనటంతో ఒకరి గాయాలయ్యాయి. ఎస్‌ఐ జమాల్‌బాషా తెలిపిన వివరాల మేరకు... చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన యశ్వంత్ కారులో డ్రైవర్ బాబుతో కలిసి బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు బయల్దేరారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కోడూరు వద్దకు రాగానే ముందు వెళుతున్న లారీని ఢీకొంది. వేగనిరోధకాల వద్ద లారీ డ్రైవర్ బ్రేక్ వేయగా వెనుకవైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. డ్రైవర్ బాబుకు గాయాలవగా ఆసుపత్రికి తరలించారు.

నీటి ట్యాంకరు ఢీకొని...


తీవ్రంగా గాయపడ్డ రాజు

చౌళూరు(హిందూపురం): హిందూపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌళూరు గేటు సమీపంలో మంగళవారం నిలిపి ఉన్న ట్యాంకర్‌ను కర్ణాటకలోని వడ్డేనహళ్లికి చెందిన నరసింహామూర్తి ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. వెనుక కూర్చొన్న రాజన్నకు స్వల్పంగా గాయపడ్డారు. 108 వాహనంలో హిందూపురం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు. ఎస్‌ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సూరప్ప కట్టవద్ద... పట్టణంలోని సూరప్ప కట్టకింద మంగళవారం సాయంత్రం స్కార్పియోను ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో మనోజ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ప్రభుత్వాసుపత్రికి పంపారు. విచారణ జరుపుతున్నట్లు సీఐ మధుభూషణ్ పేర్కొన్నారు.

విద్యతోపాటు సంస్కారం అవసరం

హిందూపురం: స్వాతంత్ర్యం ఎందరో త్యాగధనుల ఫలితమని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని వాల్మీకిభవన్‌లో మంగళవారం అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ త్యాగమూర్తుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన విద్యార్థులపై ఉందన్నారు. విద్యతోపాటు సంస్కారం కూడా ప్రధానమన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువులో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, గ్రామీణ సీఐ రాజగోపాల్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ప్రిన్సిపాళ్లు ఈశ్వరరెడ్డి, బలరామిరెడ్డి, వీరభద్రప్ప, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, విద్యార్థులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి ప్రదానం

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


ప్రత్యేక అలంకరణలో ఉత్సవ విగ్రహాలు

హిందూపురం(లేపాక్షి), న్యూస్‌టుడే: పట్టణంలోని శాంతినగర్‌లో చాముండేశ్వరీ ఆలయ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. చాముండేశ్వరి, వినాయక, కాశీవిశ్వేశ్వర, సుబ్రహ్మణ్య స్వాములకు ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో చండీహోమం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై నగర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

కోడూరు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్‌ఐ జమాల్‌బాషా తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కోడూరులో వాహనచోదకులకు అవగాహన కల్పించారు. వాహనాల్లో వేగ నియంత్రణ పరికరాలు అమర్చుకోవాలన్నారు. పుట్టపర్తి మలుపు వద్ద అధికంగా ప్రమాదాలు జరుగుతుంటాయని నియంత్రణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే కోడూరు, కంబాలపల్లిక్రాస్, కమ్మయ్యగారిపల్లిక్రాస్, కొడికొండ చెక్‌పోస్టు మలుపులను ఆయన పరిశీలించారు. కాయగూరలు తీసుకెళుతున్న రైతులు వాహనాలపై కూర్చుని వెళుతుండగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


చోదకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ

ఆధ్యాత్మికభావన పెంపొందించటమే లక్ష్యం

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మికభావన పెంపొందించాలనే లక్ష్యంతో దివ్యదర్శనం పేరిట తీర్థయాత్రలకు తీసుకెళ్తున్నట్లు ఎంపీపీ హనోక్ తెలిపారు. స్థానిక దుర్గా, పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయం నుంచి మంగళవారం దేవాదాయశాఖ, తితిదే సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల పాటు తీర్థయాత్రలకు నాలుగు బస్సులు బయలుదేరాయి. ఎంపీపీతో పాటు జడ్పీటీసీ ఆదినారాయణరెడ్డి, సర్పంచి జయప్ప, ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలుగా ఆన్‌లైన్లో పేర్లు నమోదు చేయించుకున్న 200 మంది భక్తులు వివిధ ప్రాంతాల్లో ఆలయాలను సందర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి రవీంద్రనాథ్, ఎంపీటీసీలు చలపతి, చిన్న ఓబన్న, నాగభూషణప్ప, నాయకులు శ్రీరామప్ప, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.



బస్సులను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

రూ.4,320 కోట్లు ఆర్జించిన రైల్వేజోన్

రైల్వే క్రీడా మైదానంలో వైభవంగా స్వాతంత్ర్య సంబరాలు

గుంతకల్లు రైల్వే, న్యూస్‌టుడే : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకు సికింద్రాబాదు రైల్వేజోన్ రూ.4320 కోట్లను ఆర్జించిందని డి.ఆర్.ఎం. విజయ్ ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. రైల్వే క్రీడామైదానంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సభలో ప్రసంగించారు. సభలో ఆయన జోనల్ జనరల్ మేనేజరు వినోద్‌కుమార్ యాదవ్ పంపిన సందేశ పత్రాన్ని చదివారు. భారతీయ రైల్వేలా స్వాతంత్ర్యోద్యమంలో అవినాభావ సంబంధం కలిగిన సంస్థ మరొకటి లేదన్నారు. రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణం, రైల్వే భద్రతకోసం పెద్దఎత్తున తనిఖీలు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్మికులు, ఉద్యోగులు లక్ష్య సాధనకోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తరువాత రైల్వే రక్షణదళం, ఎన్.సి.సి., స్కౌట్ వలంటీర్లు మార్చ్‌ఫాస్టుచేసి సమర్పించిన గౌరవ వందనాన్ని డి.ఆర్.ఎం. స్వీకరించారు. తరువాత రైల్వే పాఠశాలలకు చెందిన బాలబాలికలు దేశభక్తికి సంబంధించిన పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎ.డి.ఆర్.ఎం. సుబ్బరాయుడు, సెక్యూరిటీ కమిషనర్ ఎలీషా, గేజ్‌కన్వర్షన్ డిప్యూటీ చీఫ్ ఇంజినీరు మహేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డి.ఆర్.ఎం.,



జాతీయ జెండాకు వందనం చేస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాందించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

COMPUTER EDUCATION

Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.

EDUCATION

COACHING CENTRES

CA-CPT/IPCC కోచింగ్. CA Faculty (35 years Experienced) ఆధ్వర్యంలో CA-CPT/IPCC, ICMA Foundation & Inter Fail అయిన విద్యార్థులకు Study Hours, Daily Tests & Grand Test & కోచింగ్‌కు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర॥ సాయిస్నేహ అకాడమి, రాజురోడ్డు, అనంతపురం. సెల్: 9849854875.

Inter Chemistry /Physics Practicals Classes. 20% Discount for 1st 50 enrolled Students. Con: 8919407094, 9948439451.

REAL ESTATE

HOUSE FOR SALE

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

PLOT FOR SALE

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర: 7676100009, www.royalprovince.com

అనంతపురం – బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కనకల Venture నందు Plots Salesకి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్ 9866190886.

JOBS

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 26 మంది స్త్రీ/పు లు Urgentగా కావలెను. జీతం: 9,500+కమీషన్ 4,000 + ఫ్రీ రూమ్. అర్హత: 7th - డిగ్రీ (పాస్/ఫెయిల్) 32 సం॥లోపు వారు సంప్ర. సింధు ప్రమోషన్స్, సాయినగర్ 1వ క్రాస్, సిద్ధార్థ చెస్ట్‌కేర్ ఎదురులైన్‌లో, అనంతపురం. 8374891734.

గ్రామీణ నిరుద్యోగ యువతీ/యువకులకు శుభవార్త 10th పాస్ ఆపైన విద్యార్థులకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి కోర్సులు: 1.ఇన్వెంటరీ క్లర్క్, 2.హోటల్ మేనేజ్‌మెంట్, 3. రిటైల్, 4. ఆన్ ఆర్మడ్ సెక్యూరిటి గార్డ్స్ సంప్ర: శ్రీ టెక్నాలజీస్, హోసన్నామందిర్ ఎదురు, తపస్య బిల్డింగ్స్, గోరంట్ల, గుంటూరు. 77290 19019, 73373 63540.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

Urgent Wanted Lady Receptionist Vivekananda Spoken English, Raghuveera Towers, Anantapur. Ph: 8500596416.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



హిందూపురం చినమార్కెట్ ప్రాంతంలో జాతీయజెండా ప్రదర్శన



గుంతకల్లులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 500 మీటర్ల జాతీయ పతాకం ప్రదర్శన

త్రివర్ణం.. సువర్ణం..



ధర్మవరంలో 150 మీటర్ల పొడవైన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ..

స్వాతంత్ర్యంతోనే సర్వతోముఖాభివృద్ధి

అనంతపురం(రైల్వే): మహాత్ముల త్యాగ ఫలమే స్వాతంత్ర్యమని రైల్వేస్టేషన్ మేనేజర్ తిప్పానాయక్ తెలిపారు. స్టేషన్ ఆవరణలో ఆయన మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వేచ్ఛా ఫలాలు పేదలకు దక్కితేనే ప్రగతి సాధ్యమన్నారు. ఆర్పీఎఫ్ ఎస్సై పతే అలిబేగ్, ఆర్పీఎస్ఎఫ్ ఎస్సై తోర, దామోదర్‌మూర్తి, వంశీకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్టేషన్ మేనేజర్ తిప్పానాయక్

తిరంగా.. ప్రగతి తరంగా!



సదా స్మరామి: స్వాతంత్ర్య సమరయోధుడికి సత్కారం

(మొదటి పేజీ తరువాయి) కాలవ పిలుపునిచ్చారు. మంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే...

'అనంత'కు ఘనచరిత్ర...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అనంతపురం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. సమాజమే దేవాలయం.. ప్రజలే నా దేవుళ్లు అంటూ రాజకీయ రంగ ప్రవేశంతో చరిత్రను తిరిగి రాసిన తెలుగు చలనచిత్ర పరిశ్రమ రారాజు.. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారక రామారావును శాసనసభకు పంపి ముఖ్యమంత్రిని చేసిన ఘన చరిత్ర జిల్లాకు ఉంది. ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాను ఉద్యానహబ్‌గా తీర్చిదిద్దాలనేదే ప్రధాన ఆశయం. అక్షర క్రమంలో ముందున్న అనంతను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నది ఉద్దేశం.

ప్రత్యామ్నాయ ప్రణాళిక....

జిల్లాలో ఈ ఏడాది తీవ్ర వర్షాభావం నెలకొంది. 5.47 లక్షల హెక్టార్లు బీళ్లుగా ఉంది. ఆ మొత్తం విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేశారు. 1.13 లక్షల క్వింటాళ్లు కంది, జొన్న, పెసర, అలసంద, కొర్ర వంటి విత్తనాలను రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో రూ. 6 కోట్ల విలువైన 22 వేల టన్నుల జిప్సం, 600 టన్నుల జింకు సల్ఫేటు, 125 టన్నుల బోరాన్ వంటి సూక్ష్మపోషక ఎరువులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశాం. యాంత్రీకరణ పథకం కింద రూ.20 కోట్లతో 3,272 వ్యవసాయ పరికరాలు, 564 ట్రాక్టర్ల జిల్లాకు కేటాయించారు.

శరవేగంగా హంద్రీనీవా పనులు

జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సదాశయంతో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 3.45 లక్షల ఎకరాలకు సాగునీటి అందించాలనేదే లక్ష్యం. రెండు దశల్లో పనులు జోరుగా సాగుతున్నాయి. మొదటి దశలో 85 శాతం, రెండో దశలో 76 శాతం పూర్తి అయ్యాయి. రెండు దశల పనులకు 2017 మార్చి నాటికి రూ.2,352 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవా కాలువ వెడల్పు చేసేందుకు రూ.1,030 కోట్లతో ముఖ్యమంత్రి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశారు. భైరవాని తిప్ప ప్రాజెక్టుకు జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలను తరలించడానికి రూ.1,171 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు పంపాం. రాప్తాడు నియోజకవర్గంలోని సాగునీటి కోసం రూ.813 కోట్లతో పేరూరు ప్రాజెక్టును ప్రతిపాదించాం. త్వరలో టెండర్లు పిలిచి ఏడాదిలోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. తుంగభద్ర ఎగువ కాలువ వెడల్పు చేసేందుకు రూ.463.50 కోట్లు కేటాయించాం. ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తి చేశాం. ఇంకా రూ. 274 కోట్లు నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. రూ.519 కోట్లతో యాడికి కాలువ పనులు 96 శాతం పూర్తి చేశాం. రూ. 293 కోట్లతో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ పనులు, రూ.509 కోట్లతో మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ పనులు త్వరలో పూర్తి అవుతాయి.

నిరుపేదలకు గూడు...

ఇళ్ల లేని నిరుపేదలకు గూడు నిర్మించేందుకు ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద రూ.1.5 లక్షల యూనిట్ విలువతో జిల్లాకు రూ.261 కోట్లతో 17,400 గృహాలను గ్రామీణులకు కేటాయించాం. రూ.2 లక్షల యూనిట్ విలువతో 1,322 ఇళ్ల నిర్మాణానికి రూ.26.44 కోట్లతో ఖర్చు చేస్తున్నాం. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో అందరికీ ఇళ్లు పథకం కింద జిల్లాలోని ఆరు పట్టణాల్లో 8,207 గృహాలు మంజూరు చేశాం. యూనిట్ విలువ రూ.3.5 లక్షలు. ఈ పథకానికి రూ.287.24 కోట్లు మంజూరు చేయగా, వివిధ దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయి. 2017-18 నాటికి ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద రూ.480 కోట్లతో 31,978 గృహాలను, పట్టణాల్లో 19,697 గృహాలు మంజూరు చేశాం. జిల్లాలో 27,197 అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి రూ.25 వేలు చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రూ.70 కోట్ల లబ్ధి చేకూరనుంది.

విద్యుత్తు వెలుగులు...

గృహ, పారిశ్రామిక వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నాం. 2.36 లక్షల వ్యవసాయ సర్వీసులకు ఏడు గంటలు విద్యుత్తును అందిస్తున్నాం. 84,760 మంది పేదల ఇళ్లకు రూ.125కే విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేశాం. 75 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం. జిల్లాకు 14 విద్యుత్తు ఉప కేంద్రాలు మంజూరు కాగా అందులో ఆరు కేంద్రాలు పనులు పూర్తయ్యాయి. మరో ఏడు కేంద్రాలు పనులు కొనసాగుతున్నాయి.

పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. కియా కార్ల పరిశ్రమ జిల్లాకు రావడం ఎంతో గర్వంగా ఉంది. 600 ఎకరాల్లో రూ.13 వేల కోట్లతో త్వరలో కార్ల పరిశ్రమ ప్రారంభం కాబోతుంది. పరిశ్రమ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పరిశ్రమతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 11 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2019 నాటికి కియా ఉత్పత్తుల ప్రారంభానికి ప్రణాళికలు రూపొందించారు. యువత నైపుణ్యాభివృద్ధికి 12 ఎకరాల విస్తీర్ణంలో శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. గోరంట్ల మండలం పాలసముద్రంలో రూ.200 కోట్లతో ఎయిర్‌బస్ ఏర్పాటు, సోమందేపల్లి, కళ్యాణదుర్గం మండలాల్లో 2,143 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కులు, పారిశ్రామికవాడల ఏర్పాటు, బుక్కరాయసముద్రం మండలంలో 151 ఎకరాల్లో నూనె గింజల పరిశోధన కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం.

రహదారులకు రాజమార్గం...

జిల్లాలో ఈ ఏడాది రూ.525 కోట్లతో 422 కిలోమీటర్ల రహదారుల పనులు జరుగుతున్నాయి. రూ.35.25 కోట్లతో అనంతపురం రాంనగర్‌లో ఓవర్‌బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.382 కోట్లతో 58.39 కిలోమీటర్ల రహదారి మంజూరు కాగా, ఇప్పటికి 6.14 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తయ్యాయి. చిత్రావతి నదిపై రూ.17.71 కోట్లతో నిర్మిస్తున్న ప్రధాన వంతెన పూర్తి అయింది. రూ.241 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లాలో 1,003 పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో 6,033 కిలోమీటర్ల అంతర్గత రహదారుల నిర్మాణం లక్ష్యంకాగా 2,988 కిలోమీటర్ల రహదారులను పూర్తి చేశాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రూ.126 కోట్లతో 270 సీసీ రహదారులు నిర్మించాం. పీఎంజీఎస్‌వై పథకం కింద రూ.27 కోట్లతో 28 రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కంబదూరు మండలంలోని 12 పంచాయతీల్లో రూ.31 కోట్లతో 741 అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.



అలంకరణ వస్తువులతో విద్యార్థినులు



రైతే.. రాజన్న

కార్పొరేషన్ల రుణాలు...

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.86.39 కోట్లతో 6,344 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. కాపు కార్పొరేషన్ ద్వారా గత ఏడాది స్వయం ఉపాధి కింద 3,671 యూనిట్లకు రూ.16.32 కోట్లు రాయితీ అందించాం. ఈ ఏడాది 5 వేల యూనిట్లకు రూ. 50 కోట్లు రాయితీ మంజూరు చేస్తున్నాం. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం 1,706 మంది లబ్ధిదారులకు రూ.17 కోట్లు ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మహిళలకు స్వావలంబన...

జిల్లాలో 70,980 పొదుపు సంఘాలకు ఈ ఏడాది డీఆర్‌డీఏ, మెప్మా ప్రాజెక్టుల ద్వారా రూ.1,976 కోట్లు రుణాలు ఇప్పించాం. పసుపు-కుంకుమ ద్వారా 81,510 సంఘాలకు రూ.399 కోట్లు వడ్డీ రాయితీ కింద 56,564 సంఘాలకు రూ.197 కోట్లు అందజేశాం. వ్యవసాయంలో భాగస్వాములను చేస్తూ.. 13 రైతు మహిళా సమాఖ్యలను ఏర్పాటు చేశాం. వీరికి రూ.1.85 కోట్లు మూలధనం మంజూరు, స్త్రీనిధి కింద 1,919 సంఘాలకు రూ.24 కోట్లు మంజూరు చేశాం. 6,602 ఎకరాల్లో పండ్ల తోటలు, రహదారులకు ఇరువైపులా 1,072 కిలోమీటర్ల పొడవునా మొక్కల పెంపకం సంఘాల ద్వారా చేపట్టాం. 2,380 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించాం. 19 ఉద్యోగమేళాలు నిర్వహించి 2,321 మంది యువతకు ఉపాధి కల్పించాం. ప్రతి మండలానికి ఒక వ్యాపార యూనిట్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

అదనుంది.. ఆసరా లేకుంది!

అంచనా విస్తీర్ణం:	5.47 లక్షల హెక్టార్లు
అవసరమైన విత్తు:	1.12 లక్షల క్వింటాళ్లు
అందుబాటులో ఉన్నది:	3,860 క్వింటాళ్లు
సిద్ధం చేసిన నవధాన్యాల సంచులు:	1,37,693
ఖరీఫ్‌లో పంపిణీ చేసింది:	43,395
ఇంకా అందుబాటులో ఉన్నవి:	94,298

(మొదటి పేజీ తరువాయి) విత్తుకోనాలని చూస్తున్నారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తు ఇంకా పూర్తిస్థాయిలో సిద్ధం కాలేదు. వాస్తవానికి గత నెలలోనే వర్షాల తీరు చూసి ప్రత్యామ్నాయ పంటలకు విత్తు అవసరమని ప్రభుత్వం భావించింది. జిల్లా అధికారులు ఆ మేరకు ప్రతిపాదనలు కూడా పంపారు. అయితే శరవేగంగా నిర్ణయం తీసుకోవాల్సిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటి వరకు జిల్లాలకు విత్తు అందేలా చూడటంలో విఫలయ్యారు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల విత్తుకోసం వేరే మార్గాలు అన్వేషిస్తున్నారు.

అందుబాటులో ఉన్నది కొంతే..

జిల్లాలో ఖరీఫ్‌లో 8 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతాయని భావించారు. వర్షాభావంతో 2.54 లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు వేశారు. ఇందులో 2 లక్షల హెక్టార్ల వరకు వేరుసెనగ ఉంది. మిగిలిన 5.47 లక్షల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలకు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు గత నెలలోనే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాస్తవానికి తొలుత 60 వేల క్వింటాళ్ల విత్తు సరిపోతుందని భావించినప్పటికీ, జులై చివరి వరకు వర్షాలు అసలు లేకపోవడంతో 1.12 లక్షల క్వింటాళ్ల విత్తు అవసరం ఉంటుందని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. ఇందులో ఉలవలు 50 వేల క్వింటాళ్లు, పెసలు 11,040, కందులు 5,250, అలసందలు 18,990 క్వింటాళ్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇవే కాకుండా రాయచూరు జొన్న 4,550, ప్రైవేటు హైబ్రీడ్ జొన్న 3,500, కొర్రలు 2,512, సజ్జలు 2,350, మొక్కజొన్న 3,500, పొద్దుతిరుగుడు 1,250 క్వింటాళ్లు మేర జిల్లాకు అవసరమని ప్రతిపాదనలు పంపారు. వీటిలో ఇప్పటి వరకు జిల్లాలో 3,860 క్వింటాళ్ల విత్తు మాత్రమే అందుబాటులో ఉంది. ఇందులో అధికంగా కందులే 1,373 క్వింటాళ్లు ఉన్నాయి. అలాగే ఈసారి ఖరీఫ్‌లో 5 లక్షల నవధాన్యాల సంచులు రైతులకు పంపిణీ చేయాలని భావించారు. అయితే జిల్లాలో వీటిని రైతులు తీసుకుంటారా? లేదా? అనే సందేహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఏపీసీడ్స్) 1.37 లక్షల సంచులను ముందుగా సిద్ధం చేసి అందుబాటులో ఉంచింది. వర్షాభావంతో వీటిలో కూడా 43,395 సంచులు మాత్రమే రైతులు తీసుకెళ్లారు. ఇంకా 94,298 సంచులు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 5 కేజీల మేర ఏడు రకాల విత్తులు ఉన్నాయి.

సెలవులు అడ్డొచ్చాయట..

ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించి అవసరమైన విత్తు కోసం ఏపీ సీడ్స్ ఉన్నతాధికారులు తక్కువ వ్యవధి (షార్ట్ పీరియడ్) టెండర్లు పిలిచారు. ఈ టెండర్లను ఈ నెల 9న తెరిచారు. అయితే వాటి తుది ఖరారు విషయంలో నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగింది. ఇంతలో వరుసగా ఈనెల 12 నుంచి 15 వరకు సెలవులు రావడంతో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమైందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు అధికారులు 90 శాతం రాయితీ ఇచ్చి, రైతు నుంచి కేవలం 10 శాతం విత్తు ధర తీసుకొని పంపిణీ చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం నూరు శాతం రాయితీపై ఇవ్వాలని పేర్కొంటోంది. చివరకు నూరుశాతం రాయితీ (ఉచితంగా) పంపిణీకే ప్రభుత్వం మొగ్గు చూపింది. ఇక రెండు, మూడు రోజుల్లో విత్తు జిల్లాకు వస్తుందని అధికారులు చెబుతున్నారు.

అదును వచ్చినా నిరాశే..

జిల్లాలో పలుప్రాంతాల్లో కురిసిన వర్షాలతో విత్తు వేసేందుకు అనువైన అదను వచ్చింది. ఈ నెలలో 15వ తేదీ వరకు 41.1 మి.మీ. సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, దానికంటే అదనంగా 43.8 మి.మీ వర్షం కురిసింది. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని చూస్తున్నారు. అయితే విత్తు అందుబాటులో లేకపోవడంతో, రైతుల వద్ద ఉన్న వేరుసెనగ వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సమయంలో వేరుసెనగ సాగు చేస్తే మున్ముందు ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోతే నష్టపోవాల్సి వస్తుంది. ప్రత్యామ్నాయ పంటల కింద 70-80 రోజుల్లో చేతికొచ్చే పంటలైతేనే మేలు అని అధికారులు చెబుతున్నారు. అయితే విత్తు అందుబాటులో లేకపోవడంతో కొన్ని చోట్ల రైతులు వేరుసెనగ వేసే ఉద్దేశంతో ఉన్నారు. మరోవైపు ఈసారి హెచ్చెల్సీ ఆయకట్టు పరిధిలో కూడా వరి సాగుచేసే అవకాశం లేకపోవడంతో రాయదుర్గం, ఉరవకొండ వ్యవసాయ డివిజన్ల పరిధిలో మొక్కజొన్న సాగును ప్రోత్సహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ వారంలో విత్తు పంపిణీ ఆరంభిస్తామని.. రైతులు వేరుసెనగ వేయొద్దని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీరామ్మూర్తి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విత్తు కూడా బయోమెట్రిక్ విధానం ద్వారానే రైతులందరికీ ఇస్తామని చెప్పారు.

ప్రత్యామ్నాయమే మిగిలింది

- నవీన్‌కుమార్, ఉరవకొండ



ఉరవకొండ పట్టణం: ఖరీఫ్ ప్రారంభంలో వేరుసెనగ సాగుకు వర్షాలు అనుకూలంగా లేదు. సాగు చేయడానికి అదను కూడా దాటి పోయింది. ఇక మిగిలింది ప్రత్యామ్నాయ విత్తన సాగే. ఐదు రోజుల కిందట కురిసిన వర్షాలకు కొద్దో గొప్పో పొలాల్లో తేమ చేరింది. ఈసమయంలో ప్రత్యామ్నాయ విత్తనాలను సాగు చేద్దామంటే అందుబాటులో లేక నిస్తేజంలో ఉన్నాం. ప్రస్తుత కాలానికి తగిన విధంగా జిల్లా నేలలకు అనుకూలంగా ఉండే ప్రత్యామ్నాయ విత్తనాలను వ్యవసాయ శాఖ అందించాలి.

విత్తు ఇచ్చేలోగా తేమ పోతుందేమో

- లింగమూర్తి, చిన్న హోతూరు



ఐదు రోజుల కిందట వర్షానికి పొలాల్లో తేమ వచ్చింది. వేరుసెనగకు అదను దాటి పోవడంతో ఇక ప్రత్యామ్నాయ సాగే దిక్కు. మేం మూడెకరాల్లో కొర్రను సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. అయితే అవసరమైన విత్తనం లేక నిరీక్షిస్తున్నాము. ఆ విత్తనం లభించే లోగా తేమ ఆరిపోతుందన్న ఆందోళన ఉంది. ఈ తరుణంలో వ్యవసాయ శాఖ మాలాంటి రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను వందశాతం రాయితీతో కావాల్సినన్ని అందజేస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. గతంలో మాదిరి ఒకటి, రెండు ప్యాకెట్లు కాకుండా రైతుల పొలాన్ని పట్టి ఎంత విత్తనం అవసరం అంత ఇవ్వాలి. అది కూడా ఈ వారంలోగా ఇస్తే విత్తడానికి అనుకూలంగా ఉంటుంది.

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వెంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పతకాలు అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వెంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

చక్కటి సేవలకు ఉత్తమ పురస్కారం



మంత్రి కాలవ శ్రీనివాసులు నుంచి అవార్డు అందుకుంటున్న మాంచోఫెర్రర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చక్కటి సేవలు, పనితీరుకు తగిన గుర్తింపు లభించింది. స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు పురస్కారాలు అందజేశారు. మంగళవారం అనంతపురంలోని పెరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో భాగంగా మంత్రి కాలవ శ్రీనివాసులు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందించారు.



మల్లారెడ్డి , ఖాజామొయిద్దీన్ జేసీ2, జలంధర్, ఎస్ఈ, సుధాకర్‌బాబు, ఎస్ఈ, హరేరామ్‌నాయక్, ఎస్ఈ , శ్రీరామమూర్తి, జేడీఏ, నాగభూషణం, పీడీ



వెంకటేశ్వర్లు, పీడీ, సుందర్, డీటీసీ, సుబ్రహ్మణ్యశర్మ, డీసీ , శివశంకర్‌రెడ్డి, డీఎం, శివరామప్రసాద్, డీఎస్ఓ, రామ్మూర్తి, ఆర్డీఓ, రామారావు, ఆర్డీఓ, నారాయణనాయక్, ఈఈ , శివరామకృష్ణ, కమిషనర్, జయసింహారెడ్డి



రంగన్న, వెంకటేశ్వర్లు, కుమారయ్య, ఫక్కీరయ్య, గోపాల్‌రెడ్డి, శాంతి ప్రియ, లక్ష్మీనారాయణ, ఏఓ, విష్ణువర్ధన్‌రెడ్డి, తహసీల్దార్, పద్మావతి, డివిజనల్ స్టాటిస్టికల్ ఆఫీసర్, చల్లా విశ్వనాథ్, తహసీల్దార్,



ఖత్రిజున్ కుబ్రా, తహసీల్దార్, హమీద్‌బాషా, తహసీల్దార్, ఈశ్వరయ్య, డీటీ , ఇంతియాజ్అహ్మద్, డీటీ, రాజేంద్రనాథ్, సీఐ, హరినాథ్, సీఐ, ఈదుర్‌బాషా, సీఐ, కృష్ణమోహన్, సీఐ , వెంకటేశ్వర్లు, సీఐ , రవీంద్రకుమార్, ఈఈ



వేణుగోపాల్, ఎఫ్ఆర్ , సాంబశివ, డీఆర్, శంకర్, ఇన్‌స్పెక్టర్, మల్లారెడ్డి, ఏఎస్, రత్నాశిరోమణి, ఓఎస్, రమణారెడ్డి, ఎంవీఐ, శ్రీనివాసులు, ఏడీఏ, కృష్ణామీనన్, ఏడీఏ , మల్లికార్జునయ్య, డీడీ , దేవరాజులు, ఏడీ



ఓబుల్‌రెడ్డి, డీఈఈ , హేమ్లానాయక్, ఏఈ , సత్యనారాయణశెట్టి, డీఎస్ఓ , సాయిప్రసాద్, ఏఎస్ఓ, శ్రీనివాసులు, డీఈ , చక్రవర్తి, ఏఈ , నారాయణ స్వామి, ఏఈ , నారాయణ, ఏఈ , తబ్రేజ్, ఏఈ , వీరనారాయణరెడ్డి, ఏడీఈ



సుధీంద్రరావు, ఏడీఓ ,భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ, మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ , చంద్రారెడ్డి, ఎంపీడీఓ , లలితాబాయ్, ఎంపీడీఓ , ఎస్ఐలు: రాజశేఖర్‌రెడ్డి , హరినాథ్‌రెడ్డి , శేఖర్ , ఆంజనేయులు, లక్ష్మీనారాయణ

రూ.1,497 కోట్ల ఆస్తుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న మంత్రి కాలవ, కలెక్టర్ వీరపాండియన్ తదితరులు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ మైదానంలో రూ.1,497 కోట్ల విలువైన పరికరాలు, రుణాలను 9,478 మంది లబ్ధిదారులకు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అందజేశారు. మంత్రితో పాటు ఎమ్మెల్యేలు ప్రభాకర్‌చౌదరి, హనుమంతరాయచౌదరి, సూర్యనారాయణ, ఎమ్మెల్సీలు శమంతకమణి, దీపక్‌రెడ్డి, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్, జేసీ రమామణి, రెండో జేసీ సయ్యద్‌ఖాజా, శిక్షణ కలెక్టర్ వెంకటేశ్వర్, మేయర్ స్వరూప, డీఆర్వో మల్లీశ్వరీదేవి ప్రదర్శన శాలలను కలియ తిరిగారు. ప్రదర్శనశాలలోనే లబ్ధిదారులకు పరికరాలు, రుణాలకు సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. వాటిలో ఉన్నతి పథకం కింద ఎస్సీలకు 1960 మందికి రూ.5.88 కోట్లు, ఎస్టీలకు 1090 మందికి రూ.3.27 కోట్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు 4,474 మందికి రూ.127.25 కోట్లు, చంద్రన్న బీమా కింద 1,485 మందికి రూ.8.45 కోట్లు, ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 47 మందికి రూ.84.50 లక్షలు, భూమి కొనుగోలు పథకం కింద 42 మందికి రూ.1.84 కోట్లు, కులాంతర వివాహాలు చేసుకున్న 8 జంటలకు రూ.3.60 లక్షలు, ఎన్ఎస్ఎఫ్‌డీసీ కింద ఏడుగురికి రూ.19.50 లక్షలు, భూమి అభివృద్ధి పథకం కింద 62 మందికి రూ.13.77 లక్షలు, బీసీ అభ్యుదయ యోజన కింద 10 మందికి రూ.11.50 లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా 203 మందికి రూ.101 లక్షలు, కాపు స్వయం ఉపాధి పథకం కింద 10 మందికి రూ.15 లక్షలు, రవాణశాఖ ద్వారా ముగ్గురికి రూ.6 లక్షలు, మరుగుదొడ్లకు 17 మందికి రూ.25.50 లక్షలు, దివ్యాంగులకు 37 మందికి రూ.85 వేలకు సంబంధించిన పరికరాలు, చెక్కులను పంపిణీ చేశారు.

డీఆర్‌డీఏ శకటానికి ప్రథమ బహుమతి

స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, డ్వామా, డీఆర్‌డీఏ, ఏపీఎంసీ విద్య, వైద్యం, గృహ నిర్మాణం, అగ్నిమాపక, ఆర్టీసీ, నీటిపారుదల, అటవీ, ఐసీడీఎస్, కార్మిక, పోలీసు, తదితర శకటాలను ప్రదర్శించారు. డీఆర్‌డీఏ శకటానికి ప్రథమ, వ్యవసాయశాఖకు ద్వితీయ, డ్వామాకు తృతీయ బహుమతి దక్కింది. ఆయా శాఖాధిపతులు పీడీ వెంకటేశ్వర్లు, జేడీఏ శ్రీరామ్మూర్తి, డ్వామా పీడీ నాగభూషణం జ్ఞాపికలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అనంత ఆర్డీటీ విద్యార్థులకు ప్రథమ, కూడేరు కస్తూరిబా బాలికలకు ద్వితీయ, గార్లదిన్నె అక్షర ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులకు తృతీయ బహుమతిని మంత్రి కాలవ అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు శ్యామమూర్తిని ఘనంగా సత్కరించారు.





హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు

హాస్టళ్లకు వెళుతున్నారా లేదా?

- బెణికల్లులో జ్వరాల మాటేమిటి?
- ఆరోగ్య శాఖను ప్రశ్నించిన కేసీసీ

ఈనాడు కథనానికి స్పందన

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ' మీ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సందర్శిస్తున్నారా.. ఏయే గృహాలకు వెళ్లడం లేదు. పీహెచ్‌సీల వారీగా నివేదికలు ఇవ్వాలని ఐదు రోజులుగా అడుగుతున్నాం. మీ శాఖ నుంచి ఎవరూ స్పందించడం లేదు. సమాధానం చెప్పకపోతే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(సీఎస్)కి ఫిర్యాదు చేస్తాం.

కణేకల్లు మండలం బెణికల్లు గ్రామంలో ప్రబలిన జ్వరాల గురించి కూడా ఏమీ చెప్పడం లేదు. దీనిపైనా ప్రభుత్వానికి నివేదిస్తాం'.. అంటూ అమరావతి నాలెడ్జ్ కమాండ్ సెంటర్(కేసీసీ) నిర్వాహకులు హెచ్చరించారు. అయినా జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విశేషం. ఈనెల 11న 'రోగాలగూళ్లు... నిర్లక్ష్య సంకెళ్లు', 14న 'డెంగీతో బెణికల్లు బెంబేలు' అన్న శీర్షికన కథనాలను 'ఈనాడు' ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ కథనాలపై నివేదికలు పంపాలంటూ కేసీసీ నుంచి రోజూ ఇక్కడి అధికారులకు ఫోన్లు వస్తున్నాయి. వసతి గృహాల్లో ఆరోగ్య అవగాహన, వైద్య శిబిరాల నిర్వహణపై తగిన నివేదికలు ఎవరు పంపాలన్న దానిపై ఆ శాఖలోని రెండు విభాగాలవారు ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ తప్పించుకుంటున్నారో నివేదికలు సేకరించి ఎపిడమిక్ సెల్ పంపాలా. . లేక పాఠశాలల్లో అవగాహన కల్పించాల్సిన రాష్ట్రీయ బాలల ఆరోగ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) విభాగం పంపాలా అన్న దానిపై స్పష్టత లేదు. తమకు సంబంధం లేదంటూ ఈ రెండు విభాగాల సిబ్బంది చేతులు దులుపుకొంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం కేసీసీ కఠినంగా హెచ్చరించింది. నివేదికలు పంపకపోతే నేరుగా సీఎస్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక రూపంలో చెప్పినట్లు సమాచారం. ఇదే విషయాన్ని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య కార్యాలయం నుంచి కూడా సంజాయిషీ కోరారు. బెణికల్లు గ్రామంలో ప్రబలిన జ్వరాలపై ఆరా తీశారు. ఈ రెండింటిపై 24 గంటల్లో నివేదికలు పంపకపోతే తీవ్ర చర్య తప్పదంటూ సంకేతాలు పంపారు.



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:**
★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యుమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✼ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
✼ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
✼ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.

★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:

29 సెప్టెంబరు
★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***
★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యుమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***
వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***
★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$
4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7
4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15
4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64
4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134
4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 − 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000
4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350
4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950
4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40
4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60
4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000
3) Rs.3,500 4) Rs.3,800
5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56
4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90
4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110°
4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58
4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True
II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T
R < Y; U ≥ E
C > R < Y
Y > R ≤ E ≤ U
C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True
II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True
II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S
C ≤ B > Z
P ≥ R = B > Z
Z < R = B ≤ S
C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True
II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.
9. C lives immediately above D's floor.
10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.
12. Harsh likes Pointer pen.
13. Harsh likes Fastrack watch.
14. Harsh likes Swift car.
15. Veena likes Titan watch.
16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.
18. Clearly, both the assumptions are implicit in the statement.
19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left ↑Q ↑R ↑T ↑X ↑U ↑P ↑W ↑V ↑S Right

21. V sits seventh to the right of Q.
22. Q and S are seated at two extreme ends of the line.
23. Three persons - T, X and U - are seated between R and P.
24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.
25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday − 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday − 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday − 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday − 1 =Tuesday.


M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.
28. P attended Seminar in Seoul on Friday.
29. The combination Thursday - O - Paris is correct.
30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.
32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.
33. Clearly, the inference is definitely true.
34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.
35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.
36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)

హాయ్ బుజ్జీ!!

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట



ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

గణ గణ గణ

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.


- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?



ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జవాబులు: **బొమ్మలో ఉన్నవే:** Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహా విష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్–65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్ షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్వేవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.





తిరుపతిలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పురస్కారాలు అందజేశారు. మన జిల్లాకు చెందిన ముగ్గురికి ఈ గౌరవం దక్కింది. పొగాకు వెంకటరామిరెడ్డి (ప్రిన్సిపల్ పోలీసు శిక్షణ కేంద్రం, అనంతపురం). కరణం మాల్యాద్రి (అడిషనల్ ఎస్పీ, అనంతపురం). దొరస్వామి ధనుంజయరెడ్డి (ఆర్‌ఎస్సై, పోలీసు శిక్షణ కేంద్రం, అనంతపురం).

- ఈనాడు, తిరుపతి

ఆటల్లోనూ ప్రథమంగా నిలవాలి

జూడో, బాక్సింగ్ అకాడమీలు ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నూతన విధానంతో రాష్ట్రంలో క్రీడాభివృద్ధి చెందుతోందని మేయరు స్వరూప పేర్కొన్నారు. అనంతపురం జిల్లా అక్షర క్రమంలోనే కాదు.. ఆటల్లోనూ అగ్రస్థానంలో మెరవాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో జూడో, బాక్సింగ్ అకాడమీల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రెండు క్రీడా అకాడమీలు ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. ఆటల్లో మేటిగా రాణించే వారికి ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నారన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మూర్తి మాట్లాడుతూ క్రీడా అకాడమీల ప్రారంభంతో జిల్లా ఖ్యాతి అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందన్నారు. శాప్ ప్రత్యేక అధికారి నాగరాజు మాట్లాడుతూ మండల స్థాయిలో క్రీడావికాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. శాప్ పాలకమండలి సభ్యుడు పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదించిన నూతన క్రీడా విధానం వల్ల రాష్ట్రంలో క్రీడాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమానికి డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్ అధ్యక్షత వహించగా జూడో, బాక్సింగ్ కార్యదర్శులు బాబు, మహేష్, ఒలింపిక్ సంఘం కన్వీనర్ శశికాంత్, ఫెన్సింగ్, సాఫ్ట్‌బాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శులు మురళీకృష్ణ, వెంకటేశులు, వాలీబాల్, తైక్వాండో సంఘాల కార్యదర్శులు కొండారెడ్డి, గురుస్వామి, గుడ్ చిల్డ్రన్ పాఠశాల కరస్పాండెంట్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. రెండు అకాడమీలకు ఎంపికైన 40 మంది క్రీడాకారులకు గుడ్ చిల్డ్రన్ పాఠశాలలో వసతి సౌకర్యం కల్పించారు.



జూడో ప్రదర్శన ప్రారంభిస్తున్న అతిథులు

కసాపురం భక్తులకు తప్పిన నీటి సమస్య



దాత అందజేసిన బంగారు వస్తువులు



నీటిపథకాన్ని ప్రారంభిస్తున్న దాత సంజీవ వరప్రసాద్

కసాపురం (గుంతకల్లు), న్యూస్‌టుడే : సొంత ఊరిని మరచిపోకుండా తమవంతు సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకొన్నారు ఆ దంపతులు. కసాపురానికి చెందిన సంజీవ వరప్రసాద్, సతీమణి ఉమామహేశ్వరి ఉద్యోగ రీత్యా చాలాకాలం కిందట గ్రామాన్ని విడిచి వెళ్లారు. వరప్రసాద్ రైల్వే ఎ.డి.ఆర్.ఎం.గా, ఉమామహేశ్వరి రిజర్వు బ్యాంకులో ఉద్యోగం చేశారు. ప్రస్తుతం చెన్నైలో స్థిరపడ్డారు. కసాపురం నెట్టికంటి ఆంజేయస్వామి ఆలయంలో భక్తులు తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఇక్కడ శుద్ధజలం పథకాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు రూ. 2 లక్షలు ఖర్చు పెట్టారు. ఈ పథకానికి వరప్రసాద్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్, ట్రస్టుబోర్డు అధ్యక్షురాలు సుగుణమ్మ మంగళవారం ప్రారంభించారు. అలాగే రూ.7 లక్షలు వెచ్చించి స్వామికి బంగారు మీసం, కన్ను తదితర వస్తువులను తయారు చేయించారు. వీటిని దాతలు ఆలయ ఉపకమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు నరసింహులు, విజయలక్ష్మి, సతీష్‌గుప్తా, రామలింగ, వేణుగోపాల శాస్త్రి, ఆంజినేయులు, జగదీష్‌ప్రసాద్, ప్రసాద్‌రెడ్డి, మహేష్, వసుధరాజాచార్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణప్రసాద్ కథనం ప్రకారం... అనంతపురం అరవింద్ నగర్‌కు చెందిన దేవరకొండ ఎర్రిస్వామి ఏడాది కిత్రం నగరానికి వచ్చి తిరుపతికి చెందిన స్నేహితుడు హర్షవర్ధన్‌తో కలిసి సుల్తాన్‌బజార్‌లోని హనుమాన్‌టేక్డీ ప్రాంతంలో గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఎంటెక్ పూర్తి చేసిన ఎర్రిస్వామి స్థానికంగా ఉన్న విద్యాసంస్థలో శిక్షణ పొందుతూ ఐఈఎస్‌కు సన్నద్ధమౌతున్నాడు. ఎర్రిస్వామితోపాటు ఉంటున్న హర్షవర్ధన్ రోజులాగే సోమవారం ఉదయం డ్యూటీకి వెళ్లి రాత్రి ఏడు గంటల సమయంలో తిరిగివచ్చాడు. గది తలుపులు ఎంత తట్టినా తీయకపోవడంతో విషయాన్ని ఇంటి యజమాని దృష్టికి తీసుకువెళ్లాడు. అక్కడికి చేరుకున్న ఇంటి యజమాని గది వెనుకవైపు ఉన్న కిటికీలోంచి చూడగా ఎర్రిస్వామి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో వెంటనే స్థానిక సుల్తాన్‌బజార్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కృష్ణప్రసాద్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వేలిముద్ర నిపుణులు అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎర్రిస్వామి మృతికి ప్రేమ వ్యవహారం కారణమై ఉండొచ్చని భావిస్తున్న పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నారు.

హరే కృష్ణ.. కృష్ణ హరే..!

భక్తులతో కిటకిటలాడిన ఇస్కాన్



అలంకరణలో రాధాకృష్ణులు



ఉట్టికొడుతున్న యువకులు

అనంత గ్రామీణం (పాములాయి), న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కనులపండువగా జరిగాయి. రెండోరోజు మంగళవారం ఇస్కాన్ మందిరంలో వేడుకలు కొనసాగాయి. హరే కృష్ణ, హరే రామ నామ జపంతో ఇస్కాన్ మందిరం ఉప్పొంగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాధాకృష్ణుల విగ్రహాల అందచందాలను తిలకించి భక్తులు తరించిపోయారు. ఉదయం ఆలయంలో యజ్ఞం చేశారు. స్థల దాత కేశన్న, ఇంటెల్ కళాశాల డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి, జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ యజ్ఞం నిర్వహించారు. మధ్యాహ్నం విష్ణుసహస్రనామ స్తోత్రం, హరినామ సంకీర్తనలు, తులసి అర్చన చేశారు. సాయంత్రం ఉట్టికొట్టే పోటీలు ఆసక్తిగా జరిగాయి. ఉట్టి కొట్టడానికి యువకులు పోటీపడ్డారు. భక్తుల్లో కృష్ణతత్వం నింపడానికి భాగవత ప్రవచనాలు చేశారు. ఆలయ జీఎం దామోదర గౌరంగదాస్ శ్రీకృష్ణుడి లీలలను ప్రబోధించారు. శ్రీకృష్ణుడి వ్యక్తిత్వం మానవాళికే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం పల్లకీసేవ, దీపహారతి సేవలు నిర్వహించారు. రాత్రి మహాభిషేకం, పుష్పాభిషేకం ఆకట్టుకున్నాయి. ఒక టన్ను పూలను రాధాకృష్ణులను అర్పించారు.

పక్కాగా ఏర్పాట్లు

వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని చర్యలు తీసుకుంది. ప్రత్యేక దర్శనం, సాధారణ దర్శనాల కోసం ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ స్తంభించకుండా అనంతపురం గ్రామీణం, గార్లదిన్నె పోలీసులు బందోబస్తు చేపట్టారు. బుధవారంతో జన్మాష్టమి వేడుకలు ముగుస్తాయి.

అలరించిన వీణ కచేరీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో సత్యసాయి విద్యార్థులు నిర్వహించిన వీణ కచేరీ భక్తులను అమితంగా ఆకట్టుకుంది. మంగళవారం సాయికుల్వంత్ మందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని, సత్యసాయి విశ్వవిద్యాలయం సంగీత కళాశాల విద్యార్థులు సంగీత కచేరీ ఆలపించారు. సత్యసాయి మహాసమాధిని విద్యార్థులు వివిధ రంగుల పుష్పాలతో అలంకరించి, శ్రీకృష్ణుడు సత్యసాయి ఒక్కరేనని తెలియజేసే సందేశంతో కూడిన కార్డులను ఉంచి, ప్రార్థనలు చేశారు. గోకులకృష్ణ..గోపాలకృష్ణ.. సాయి..సత్యసాయి అంటూ గీతాలతో కమనీయంగా కచేరీ నిర్వహించారు. విద్యార్థులు సంయుక్తంగా భక్తిగీతాలను ఆలపించారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

నల్లనయ్యా.. నీకు దండాలయ్యా..



జింకకు పాలు తాగిస్తున్న రత్నాకర్



సాయి విద్యార్థుల నృత్య ప్రదర్శన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రశాంతి నిలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కనులపండువగా జరిగాయి. మంగళవారం ఉదయం 8.25 సాయికుల్వంత్ మందిరంలో వివిధ రంగుల పుష్పాలతో ప్రత్యేకంగా మహాసమాధిని అలంకరించారు. వేదపారాయణంతో కృష్ణాష్టమి వేడుకలు ప్రారంభమయ్యాయి. 8.30 గంటలకు సత్యసాయిని కీర్తిస్తూ సాయి విద్యార్థులు నాదస్వరంతో గీతాలాపన చేశారు. 8.45 గంటలకు గోకులం నుంచి వేదమంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన, ఆవులను ఊరేగింపుగా ప్రశాంతి నిలయానికి తీసుకువచ్చారు. మహాసమాధి చెంత గోమాతలకు, ఇతర మూగజీవాలకు ట్రస్టు సభ్యులు ఆర్.జె రత్నాకర్, ప్రసాదరావు, నాగానంద, విజయభాస్కర్ పాలు తాగించి, ఫలహారాలను తినిపించారు. సత్యసాయి విద్యాసంస్థల విద్యార్థులు శ్రీకృష్ణుణ్ని కీరిస్తూ..సంప్రదాయ నృత్యరూపకాన్ని అద్భుతంగా ప్రదర్శించి, భక్తులను మంత్రముగ్ధులను చేశారు. సత్యసాయి...గోపాలుడి నామస్మరణతో సాయికుల్వంత్ మందిరం పులకించిపోయింది. వేలాది మంది భక్తులు బారులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో బుధవారం ఉదయం 5గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 25 అభిషేకాలు, మూడు స్వర్ణకవచ సేవలు నిర్వహిస్తారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

అనంతపురం (రాణినగర్), న్యూస్‌టుడే: మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రప్రజలకు సేవలు అందిస్తున్నారని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జిల్లా తెదేపా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెదేపా పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శమంతకమణి, మేయర్ స్వరూప, వడ్డెర ఫెడరేషన్ ఛైర్మన్ దేవళ్ల మురళి, తెదేపా రాష్ట్రకార్యదర్శి ఆలం నరసానాయుడు, నగర అధ్యక్షుడు ఆదినారాయణ, సీనియర్ నాయకులు బుగ్గయ్య చౌదరి, బాకే హబీబుల్లా, నెట్టెం బాలకృష్ణ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు అమరావతి

బుధవారం 16 ఆగస్టు 2017 | 20 పేజీలు



మచిలీపట్నంలో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్థికశాఖమంత్రి యనమల రామకృష్ణుడు, ఉపసభాపతి బుద్ధప్రసాద్, మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి


సమతుల అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి యనమల రామకృష్ణుడు

మచిలీపట్నం, న్యూస్‌టుడే: అసమానతలకు తావులేని సమ సమాజ స్థాపన ద్వారా స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి చేరువ చేయాలన్నదే ప్రభుత్వ అభిమతమని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరైన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగనిరతితో దాస్య శృంఖలాలను తెంచుకుని 71వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం **(మిగతా 19లో)**



అలరించిన మచిలీపట్నం కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



వివరాలు.. 20లో

విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుష్పాలు, ఫలాలతో తయారు చేసిన వినాయకుడిని తిలకించారు.

చౌకగా.. నాణ్యంగా..

- జిల్లాకు 52,986 ఇళ్లు మంజూరు
- రూ.3లక్షల రాయితీ
- మూడు కేటగిరీలలో నిర్మాణం
- భూసేకరణ పూర్తి



ఈనాడు, అమరావతి

పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలకు నివాసగృహాల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. విజయవాడతో సహా కృష్ణా జిల్లాలోని 8 పురపాలక సంఘాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి అత్యధిక నివాస గృహాలు నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈగృహాలను నిర్మాణం చేయనున్నారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాలను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పురపాలక సంఘాల్లో స్థలాల ఎంపిక పూర్తయింది. నిరుపేదల కోసం మూడు రకాలుగా గృహాలను నిర్మాణం చేయనున్నారు. జీప్లస్3 తరహాలో బహుళ అంతస్తుల భవనాలను రూపొందిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఈఏడాది అత్యధికంగా రాష్ట్రానికి 2.25 లక్షల గృహాలను మంజూరు చేయగా కృష్ణా జిల్లాకు 52,986 గృహాలను కేటాయించారు. గుంటూరు జిల్లాకు 32,577 గృహాలను మంజూరు చేశారు. రాజధాని ప్రాంత జిల్లాలకే కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈఏడాది మార్చినాటికి 52,986 పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా విజయవాడ నగరపాలక సంస్థలో నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పట్టణ ప్రాంత **(మిగతా 19లో)**